www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 22 జనవరి 2025 5 కాకినాడ

సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి - కాజులూరు

సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపిడిఒ జె.రాంబాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని 23 సచివాలయ పరిధిలో వ్యవసాయ శాఖ సహాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు మండల పరిషత్ కార్యాలయం నిర్వహించే సమావేశాలకు రాకపోవడంతో 56 మందికి షోకాజు నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. విధుల్లో అలసత్వం వహించే సిబ్బందికి నోటీసు జారీ చేయడం జరుగుతుందన్నారు. వారం రోజుల్లోపు షోకాజ్ నోటీసుకు సమాధానం ఇవ్వాలని ఆదేశజంచారు. లేనిపక్షంలో వారి వివరాలను ఉన్నతాధికారులకు పంపిస్తామని, వారి ఆదేశాలను అమలు చేస్తామని అన్నారు.

ఇవేం భారాలు బాబూ...

- వినియోగదారులపై ట్రూఅప్ ఛార్జీల భారం
- అసలు కంటే కొసరే ఎక్కువ...
- విద్యుత్ ఛార్జీల పెంపుపై ఆగ్రహం

ప్రజాశక్తి - యంత్రాంగం

'వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలు వేస్తోంది. సర్దుబాటు ఛార్జీలంటూ ఎడా పెడా వాతలు పెడుతోంది. తాము అధికారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోము. అవకాశం ఉంటే ఇంకా తగ్గిస్తాం' అంటూ ఎన్నికల సమయంలో జిల్లాలో పర్యటించిన టిడిపి అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు గుప్పించారు. ప్రజలు హామీలు నమ్మ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. పట్టుమని ఆరు నెలలు కూడా కాకుండానే మూడు దఫాలుగా ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపింది. బిల్లులు చూస్తేనే షాక్ కొట్టే పరిస్థితి వచ్చిందని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. హామీలు ఏమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎప్పుడో వాడుకున్న కరెంట్‌కు ఇప్పుడు ఛార్జీలు వసూలు చేయడం ఏంటంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే అన్ని ధరలూ పెరగడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు విద్యుత్ బిల్లుల మోతతో మరింత భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాడుకున్న కరెంటుకంటే ఈ అదనపు వసూల్లే ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వాడుకున్న విద్యుత్‌కు వస్తున్న బిల్లులకు పొంతనే ఉండట్లేదని వాపోతున్నారు.



రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి ఎస్.వీరాస్వామి తన సొంత ఇంట్లో నివాసం ఉంటున్నాడు. విద్యుత్ ఛార్జీల భారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవరి బిల్లులో 53 యూనిట్లను వినియోగించుకున్నట్లు చూపారని తెలిపారు. ఈ యూనిట్లకు సంబంధించి రూ.208 వరకూ బిల్లు అయ్యిందని, కాని మొత్తం బిల్లు మాత్రం రూ.342.39గా చూపించి కట్టించుకున్నారని తెలిఆపరు. బిల్లును పరిశీలించగా ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు రూ.85, రూ.36, రూ.44.79గా పడినట్టు చూపారన్నారు. వాడుకున్న కరెంట్ కంటే అదనంగా రూ.166.59 వసూలు చేశారని వాపోయాడు. అసలు ఈ ఛార్జీలు ఏంటి?అనే దానిపై ఆరా తీయగా ఇవి 2022, 23, 24 సంవత్సరాల్లో వాడుకున్న కరెంట్‌కు ఇప్పుడు అదనపు ఛార్జీలుగా వేస్తున్నట్టు విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారు. పింఛనుతో కుటుంబాన్ని పోషిస్తున్నానని, ఇప్పటికే ధరలు పెరగడంతో పోషణ కష్టంగా ఉందని, ఈ సమయంలో ఇలాంటి భారాలు వేయడం తగదని ఆయన అంటున్నారు. ఎప్పుడో వాడుకున్న కరెంట్‌కు అప్పుడూ బిల్లు చెల్లించి, ఇప్పుడూ బిల్లు చెల్లించడం ఏంటని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి ఇలా మాట తప్పడం సరికాదన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ఏం కనిపించట్లేదని ఆయన విమర్శించారు.

సామర్లకోటకు చెందిన కరణం ఏడుకొండలుకు తన ఇంటికి సంబంధించి జనవరిలో కరెంటు బిల్లు వచ్చింది. 73 యూనిట్లను వాడుకున్నాడు. దీనికి సంబంధించి ఎనర్జీ ఛార్జి రూ.212.49, ఫిక్స్‌డ్ ఛార్జి రూ.10, కస్టమర్ ఛార్జి రూ.30, ఇడి ఛార్జీ రూ.4.38 వెరసి రూ.256.87 అయ్యింది. కాని మొత్తం బిల్లు రూ.463.08 వచ్చింది. ఏంటి అని ఆరా తీయగా ఎఫ్‌పిపిసిఎ-1 ఛార్జి రూ.78, ఎఫ్‌పిపిసిఎ-2 ఛార్జి రూ.52, ఎఫ్‌పిపిసిఎ-3 ఛార్జి రూ.102.24 వేశారు. మొత్తంగా అదనంగా రూ.232.24 భారం పడినట్టు గుర్తించారు. గతంలో వాడుకున్న కరెంటుకు ఈ ఛార్జీలు వేసినట్టు సిబ్బంది చెప్పడంతో ఆందోళన చెందాడు. ఒకవైపు పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలో ఇబ్బందులు పడుతున్నామని, ఈ సమయంలో కరెంటు బిల్లుకు అదనపు వడ్డింపులు చేయడం సబబు కాదని ఆయన అంటున్నారు. వెంటనే వీటిని రద్దు చేయాలని కోరుతున్నాడు.

DT:07-01-2025 Time :03:14 pm
BNo 33220829758 GRP:M1
ERO SAMALKOTA
SEC SAMALKOTA TOWN
DIST KAKINADA
UNQ SC 20829758
SCNO 14534949010107 33
NAME K. S. S. NAGARA.
ADDR 8-1-8
CAT :1 PH :1
SCAT : LT Domestic - Domestic
CONTRACTED LOAD 1.0KW
CONNECTED LOAD 1.0KW
MNo 4812803 MF:1.0
READING MONTH STS
PRES KWH 12488 07-01-2025 1
PREV KWH 12415 07-12-2024 1
AVG UNITS 155
BILLED UNITS 73
RMD 0.22KVA
ENERGY CHRG 212.49
FIXED CHRG 10.00
CUST CHRG 30.00
ED 4.38
SURCHARGES 0.00
ED INT 0.00
TRUEUP CHRG 0.00
FPPCA CHRG 78.00
FPPCA2 CHRG 52.00
FPPCA3 CHRG 102.24
SHORTFALL 0.00
ACD SURCHRG 0.00
FAN INSTAL 0.00
ADJ AMOUNT 0.00
LOSS/GAIN -0.11
BILL AMOUNT 489.00
GOVT SUBSIDY 26.00
BILL AFT SUB 463.00
ISD-TDS : 0.00
ARREARS
BEF 01/04/24 0.00
AFT 01/04/24 0.08
NET BILL 463.08
DUE DATE 21-01-2025

రూ.458 అదనపు భారం

కాకినాడలో ఎస్.వెంకటరత్నం కుమారునితో కలిసి ఒక ఇంట్లో నివసిస్తుంది. ప్రతి నెలా రూ.900లోపు కరెంటు బిల్లు వచ్చేది. ఈ నెల ఏకంగా రూ.1319 వచ్చింది. 183 యూనిట్లు వాడుకోగా ఫిక్స్‌డ, కస్టమర్, ఇడి, సర్‌ఛార్జీలు కలిపి రూ.1005.41 అయ్యింది. అయితే ఎఫ్‌పిపిసిఎ ఛార్జి రూ.223.20, ఎఫ్‌పిపిసిఎ-2 ఛార్జి రూ.118, ఎఫ్‌పిపిసిఎ-3 ఛార్జి రూ.117.17 మొత్తంగా రూ.458.37 అదనంగా వసూలు చేశారు. ఏకంగా ఒకేసారి రూ.458 పెంచేయడంతో ఆవేదన వ్యక్తం చేస్తుంది. వాడుకోకుండానే విద్యుత్ ఛార్జీలు పెంచడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్దుబాటు ఛార్జీల పేరుతో ఇలా భారాలు మోపడం సరికాదని ఆమె అంటోంది.


ERO KAKINADA
SEC KAKINADA-D3
DIST KAKINADA
UNQ SC 24803591
SCNO 14544233030385 46
NAME SANNIBOINAME..
ADDR 3-18-157/1NEAR NARAY..
CAT :1 PH :1
SCAT : LT Domestic - Domestic
CONTRACTED LOAD 1.0KW
CONNECTED LOAD 1.0KW
MNo 7063121 MF:1.0
READING MONTH STS
PRES KWH 5453 06-01-2025 1
PREV KWH 5270 07-12-2024 1
AVG UNITS 377
BILLED UNITS 183
RMD 2.03KVA
ENERGY CHRG 909.43
FIXED CHRG 10.00
CUST CHRG 50.00
ED 10.98
SURCHARGES 25.00
ED INT 0.04
TRUEUP CHRG 0.00
FPPCA CHRG 223.20
FPPCA2 CHRG 118.00
FPPCA3 CHRG 117.17
SHORTFALL 0.00
ACD SURCHRG 0.00
FAN INSTAL 0.00
ADJ AMOUNT 0.00
LOSS/GAIN 0.18
BILL AMOUNT 1464.00
GOVT SUBSIDY 144.00
BILL AFT SUB 1320.00
ISD-TDS : 0.00
ARREARS
BEF 01/04/24 0.00
AFT 01/04/24 -0.17
NET BILL 1319.83
DUE DATE 20-01-2025

లెనిన్ స్ఫూర్తితో కార్మికోద్యమాలు

ప్రజాశక్తి - కాకినాడ

చరిత్రలో తొలి కార్మిక రాజ్య స్థాపకుడుగా లెనిన్ అందించిన స్ఫూర్తితో కార్మికోద్యమాలను నిర్వహించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వా శేషబాబ్జీ పిలుపునిచ్చారు. లెనిన్ శతవర్ధంతి ముగింపు సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో మంగళ వారం సుందరయ్య భవన్‌లో సోషలిస్టు విప్లవం లెనిన్ కృషి అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడారు. మార్క్స్ మహనీయుడు రూపొందించిన కార్మికరాజ్య స్థాపన సిద్ధాంతాన్ని ఆచరణలో అమలు చేయడంలో రష్యాలో లెనిన్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. పోరాడుతున్న కార్మిక వర్గానికి రాజకీయ చైతన్యం బయటినుంచే కల్పించాలని, అందుకోసం కమ్యూనిస్టు పార్టీ అవసరమన్నారు. లెనిన్ రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీ స్థాపనకు కృషి చేశారని తెలిపారు. కార్మిక కర్షక మైత్రికి, సైన్యం కూడా తోడవడంతో విప్లవం విజయపథం నడిచిందన్నారు. రష్యన్ కమ్యూనిస్టు పార్టీ అధికారం చేపట్టిన వెంటనే 8 గంటల పని విధానం అమలు చేశారని, భూస్వాముల భూమిని స్వాధీనం చేసుకున్నారని, తిండికి గ్యారంటీ చేస్తూ చట్టం చేశారని తెలిపారు. లెనిన్ స్ఫూర్తి కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజశేఖర్, జి.బేబీరాణి మాట్లాడుతూ వలస దేశాల విముక్తికి రష్యన్ విప్లవం చాలా తోడ్పాటు అందించిందన్నారు. భారత దేశంలో ప్రభుత్వ రంగ నిర్మాణంలో రష్యా సహకారం మరువలేమన్నారు. ఈ సదస్సులో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కెఎస్.శ్రీనివాస్, టేకుమూడి ఈశ్వరరావు, నీలపాల సూరిబాబు, పలివెల వీరబాబు, నాయకులు కె.వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, కె.సింహాచలం, కె.సత్తిరాజు, సిహెచ్.అజయ్, చంద్రమళ్ళ పద్మ, నర్ల ఈశ్వరి, దారపురెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు దువ్వా శేష బాబ్జి

పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల నిర్ణయం ప్రకారం 12వ పిఆర్‌సి కమిషన్ పునరుద్ధరించాలని, మంగళవారం డిఆర్‌ఒ జె.వెంకట్రావుని యుటిఎఫ్ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ పిఆర్‌సిని అమలు చేయాలని, పెండింగ్ బకాయిలు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరిలో యుటిఎఫ్ కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే తుని నియోజకవర్గం ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్స్ అందరికీ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రవిచక్రవర్తి, జిల్లా అధ్యక్షులు సిహెచ్.సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కెవివి.నగేష్, సహాధ్యక్షులు వివి.రమణ, బి.నాగమణి, ట్రెజరర్ పివిఎన్.గణేష్, జిల్లా కార్యదర్శులు టి.సీతారామయ్య, టి.రామలక్ష్మి, ఎ. సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌ఒకి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ ప్రతినిధి బృందం

ఉపాధి సిబ్బందిపై రిసోర్స్‌పర్సన్ ఆగ్రహం

ప్రజాశక్తి - కోటనందూరు

గ్రామీణ ఉపాధి సిబ్బందిపై రాష్ట్రస్థాయి సామాజిక తనిఖీ రిసోర్స్‌పర్సన్ పి.సింహాద్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2023-2024 సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులను పరిశీలనకు వచ్చిన సామాజిక తనిఖీ బృందం, ప్రజా ప్రతినిధులు ఆయా శాఖ అధికారులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రిసోర్స్‌పర్సన్ మాట్లాడుతూ కోటనందూరు వచ్చి ఐదవ రోజు గడుస్తున్నప్పటికీ తనిఖీ బృందానికి పూర్తిస్థాయిలో రికార్డులు అందజేయకపోవడాన్ని తప్పుబట్టారు. మంగళవారం 5 గంటల లోపు రికార్డులు ఇవ్వకపోతే ఉన్నత స్థాయి అధికారులకు ఈ ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు. అనంతరం ఎంపిపి లగుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధి పనులు చేయించకుండా, వేరొక వ్యక్తులతో ఉపాధి పనులు చేయించడం వల్ల రికార్డులు పూర్తిస్థాయిలో సిద్ధపరచలేదని వివరణ ఇచ్చారు. ఎంపిడిఒ పి. వెంకటనారాయణ మాట్లాడుతూ రికార్డులను త్వరితగతిన పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. మండల పరిధిలో మొత్తం 622 పనులు జరిగాయని, ఈ పనుల కోసం రూ.12,39, 62,482 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.వీరబాబు, ఎంపిటిసి సభ్యులు కొత్తపెల్లి మాణిక్యాలరావు, ఎపిఒ డి.రాజ్‌కుమార్, జి. రామచంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటనారాయణ

సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

రబీలో సాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పి.మల్లవరం పంచాయతీ గ్రాంటు, దొమ్మేటి పేట పరిసర ప్రాంతంల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా చినతూరతిప్ప కాలువపై ఎదజల్లుతో సాగు చేసిన 25 ఎకరాల్లో పంట నీరు లేక ఎండిపోయిందని రైతులు వివరించారు. ఇటీవల పంటచేలో కలుపు నివారణకు ఎరువు పిచికారి చేశామని, కలుపు ముందు పిచికారి చేసిన 24 గంటల్లో సాగునీరు అందించాల్సి ఉందని, అయితే గత వారం రోజులుగా సాగునీరు లేక పంట చేను ఎండిపోతుందని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది పి.మల్లవరం పంచాయతీలో ఏదో ఒక ప్రాంతంలో సాగునీరు లేక పంట ఎండిపోవడం పరిపాటిగా మారిందన్నారు. సాగునీటి ఎద్దడి సమస్య పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు. అనంతరం డిసి ఛైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, ఇరిగేషన్ ఎఇల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే డిసి ఛర్మన్ స్పందించి బ్యాంక్ కెనాల్‌పై ఇంజరం వంతెన వద్ద పేరుకుపోయిన జంతు కళేబరాలను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దొమ్మేటి కృష్ణ, మాదే డేవిడ్‌రాజు, తిరుగోటి అప్పారావు, సబ్బతి మావుళ్ళు, లంక వెంకన్న, కుడుపూడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పొలాన్ని పరిశీలిస్తున్న వల్లు రాజబాబు

'బాబుతోనే విశాఖ ఉక్కుకు భరోసా'

ప్రజాశక్తి - కాకినాడ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితోనే కేంద్ర ప్రభుత్వం నుంచి విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా వచ్చిందని టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్‌డిఎ ప్రభుత్వం అన్ని విధాలా సహకారాన్ని అందిస్తుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్ళినా అతనిపై ఉన్న కేసులు మాఫీ చేసుకోవడానికి తప్ప రాష్ట్ర అభివృద్ధికి గాని, విశాఖ ఉక్కుపై కేంద్రంతో మాట్లాడడానికి గాని ప్రయత్నించలేదని ఆరోపించారు. నేడు అందుకు భిన్నంగా సిఎం చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి గత ఆరు నెలల కాలంలో సుమారు 3 లక్షల కోట్ల రూపాయలు నిధులను రాబట్టారని అన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీ ఇచ్చేందుకు కేంద్రం ఆమోదముద్ర వేసిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు రామదేవు సీతయ్యదొర, పేరాబత్తుల రాజశేఖర్, పోతుల మోహనరావు, అడబాల ఆంజనేయులు, జీలని పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతుల నవీన్

వాకతిప్ప యువకునికి ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభ పురస్కార్ అవార్డును మండలంలోని వాకతిప్ప గ్రామానికి చెందిన సినీ నటుడు పేరూరు కల్కికామేశ్వరరావు అందుకున్నారు. కృష్ణంరాజు జయంతి సందర్భంగా ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో సోమవారం హైదరబాద్‌లో అవార్డులను అందజేశారు. తెలంగాణా ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, గజల్ శ్రీనివాస్, హాస్యనటుడు గౌతమ్‌రాజు చేతుల మీదుగా ఈ అవార్డును కల్కి కామేశ్వరరావు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కల్కి మాట్లాడుతూ కృష్ణంరాజు పేరిట ఇచ్చిన అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

అవార్డు అందుకుంటున్న కల్కి

కార్టూ'నిజం'

కొనసాగుతున్న పశు వైద్య శిబిరాలు

జిల్లాలోని పలు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు, మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

గొల్లప్రోలు పట్టణంలోని పశుసంవర్ధక శాఖ ఏరియా ఆసుపత్రి వద్ద పశు వైద్య శిబిరాన్ని జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 30 తారీఖు వరకు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఈ శిబిరాలను నిర్వహిస్తామని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కరారు. వైద్య శిబిరాల్లో పశువులకు నట్టల నివారణ, గర్భ సంబంధిత వ్యాధులకు, గొర్రెలకు మసూచి వ్యాధి నిరోధక టీకాలను వేస్తామని, అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమజ, డాక్టర్ ప్రశాంత్, ఎల్‌ఎస్‌ఎ పద్మావతి, జనసేన నాయకులు బలిరెడ్డి గంగబాబు, పర్ల రాజా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. **సామర్లకోట** మండలంలోని పి.వేమవరంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహిచారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కిరణ్మయి, జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ గంగభవాని పశువులకు వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయ ఉద్యోగి రాజు ఉత్తమ పనితీరును గుర్తించి అధికారుల సమక్షంలో నీటి సంఘం అధ్యక్షులు ముసిరెడ్డి రాంబాబు, జనసేన నాయకులు మేడిది విగ్నేశ్వరనాగబాబు, రాధకష్ణ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాగాపు పాపయమ్మ, కామధేను చారిటబుల్ ట్రస్ట్ గోశాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని మురారి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారి ప్రగడ శ్రీనివాస్ పాల్గొని పశువులకు వచ్చే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, ఉండవల్లి బుల్లి రాజు పాల్గొన్నారు. **రౌతులపూడి** మండలంలోని ఎస్.అగ్రహారం, రాజవరం గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఎస్ అగ్రహారం గ్రామంలో డాక్టర్ ముద్రగడ వీర రాఘవరావు నిర్వహించిన శిబిరంలో సర్పంచ్ సర్గం శ్రీనివాస్, రాజవరం గ్రామంలో పశు వైద్యులు డాక్టర్ సిఆర్ విభ, టిడిపి నాయకులు చింతకాయల రాజబాబు పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ సహాయ డైరెక్టర్ డాక్టర్ మనోజ్‌కుమార్ పాల్గొని పశువైద్య శిబిరాల ఆవశ్యకతను వివరించారు. **జగ్గంపేట** స్థానిక పశువుల ఆసుపత్రి వద్ద పశు వైద్య శిబిరాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్.అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు తాతయ్య ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వాటికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

సామర్లకోటలో సచివాలయ ఉద్యోగి రాజును సత్కరిస్తున్న నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

చదువులమ్మ చెట్టు నీడలో చెట్టాపట్టా లేసుకుని కలసితిరిగిన ఆ స్నేహితుల అపూర్వ కలయిక చోటుచేసుకుంది. మండలంలోని శాంతి ఆశ్రమం, శాంతి ఎయిడెడ్ హైస్కూల్ 1999-2000 విద్యా సంవత్స రంలో 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు మంగళవారం కలుసుకుని కేక్ కట్ చేసి 25 ఏళ్ళ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుని కోకో పామ్ హౌస్ ఆవరణలో ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన మ్యూజికల్ ఛైర్ గేమ్‌లో విజేతలుకు బహుమతులను అందజేశారు. ముందుగా పరిచయం కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రూప్ ఫోటో దిగి తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. మరొకసారి కలుద్దాం అంటూ ఒకరిని ఒకరు ఆత్మీయ వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ ఆత్మీయ కలయిక కు కృషి చేసిన స్నేహితులును తోటి విద్యార్థులు అభినందించారు.

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

విఒగా విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

విఒగా తనను విధుల్లోకి తీసుకోవాలని ఉప్పాడ విఒ-2 తీరంశెట్టి చిన్ని కోరారు. మంగళవారం తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన ఇద్దరి చిన్న బిడ్డలతో కలిసి మాట్లాడారు. సభ్యుల తీర్మాణం లేకుండా తనను విధులు నుంచి తొలగించారని, గతంలో తొలగించిన వ్యక్తిని ఎలా విధుల్లోకి తీసుకున్నారో తెలపాలని ఆమె డిమాండ్ చేశారు. గత 16 నెలలుగా జీతం ఇవ్వకపోయినా విధులు నిర్వహించానని ఆమె తెలిపారు. సంఘం సభ్యుల తీర్మానం లేకుండా తనను కక్షపూరితంగా తొలగించారని ఆమె ఆరోపించారు. తనను అన్యాయంగా తొలగించారని, అధికారులు తగు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిన్ని

రహదారి భద్రతపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో రహదారి భద్రతా మాసోవత్సావాల్లో భాగంగా మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా రవాణాశాఖ కమిషనర్ కె.శ్రీధర్ మాట్లాడుతూ బస్సుల ఫిట్నెల్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, కళాశాలల వాహనాలకు ఎప్పటికప్పుడు ఫిట్నెస్ తనిఖీలు చేయించుకోవాలని సూచించారు. డిఎస్‌పి డి.శ్రీహరిరాజు మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు గురయ్యే వారిలో ఎక్కువగా యువత ఉంటున్నారని, వాహనాలను నడిపేటప్పుడు సెల్‌ఫోన్స్ వాడరాదన్నారు. మెడికవర్ ఎమర్జెన్సీ మెడిసన్ విభాగాధిపతి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రమాదాల సమయంలో ప్రమాదానికి గురయ్యే వ్యక్తుల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్‌మెంట్ ఎంవి.హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు, డ్రైవర్లు

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ క్యాంటీన్లో జనసేన ఆధ్వ ర్యంలో మంగళవారం అన్న దానం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు, కాకిలేటి బాబ్జి, అంకం ఓం, గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు, తుమ్మల పనీంద్ర, తుమ్మల మనోజ్ పాల్గొన్నారు.

ప్రతీ గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు


శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రతీ గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పని సరిగా ఉండాలని పాఠశాల విద్యా శాఖ రాష్ట్ర డైరెక్టర్ విజయరామరాజు అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా విద్యా శాఖ అధికారులు, ఎంఇఒలు, క్లస్టర్ హెచ్‌ఎంలతో జోనల్ స్థాయి వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ జోనల్ స్థాయి వర్క్‌షాప్‌లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్.షాన్‌మోహన్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి.నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని జిల్లా, డివిజన్, మండల క్లస్టర్ స్థాయి మానవ వనరుల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా మానవ వనరుల విభాగంలో భాగస్వాములు అయిన మేధావి వర్గంతో అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాలను చేపట్టున్నామన్నారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 6, 7, 8 విద్యార్థులున్న చోట విద్యార్థుల సంఖ్యను బట్టి ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పని సరిగా వుండాలన్నారు. ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికి జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రమేయం చాలా అవసరం అన్నారు. అందుకు అనుగుణంగా అంతర సమన్వయ శాఖల అధికారులతో వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత జోడించే సంస్కరణల దిశగా అడుగులు వేయడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నూతన ప్రతిపాదిత విధానంలో విద్యార్థుల సంఖ్యను బట్టి శాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ, బేసిక్ ప్రైమరీ, హైస్కూల్, హైస్కూల్ ప్లస్ పాఠశాలలను ఉన్నతీకరణ చేయడం జరుగుతుందన్నారు. దీని కోసం జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు, ఒక్కో క్లస్టర్ పరిధిలో 15 నుంచి 25 పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిపాదించి చేపట్టాల్సిన మార్పులు చేర్పులపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు క్లస్టర్ మండల, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. వారి అభిప్రాయాలను సమీకరించి ఒక సమగ్ర అధ్యయన నివేదిక రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లేదా మున్సిపల్ వార్డులో మోడల్ ప్రాథమిక పాఠశాలలు గుర్తించడానికి పాఠశాలల పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు, క్లస్టర్ స్థాయి, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా పాఠశాల సామర్థ్యం, సహజ సంప్రదింపుల సమగ్ర అధ్యయన ఆధారంగా గుర్తింపు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇందులో జిల్లా పాఠశాల విద్యాధికారి, డిప్యూటీ, మండల విద్యా అధికారులు, హెచ్ఎం, ఇతర అనుబంధ శాఖల అధికారులు, అభిప్రాయాలను సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. మహిళ, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాల్య సంరక్షణ, విద్య సేవావారు ఉండేలా, ఉమ్మడి అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలతో అనుసంధానించడం లేదా సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాలను మార్చడం ద్వారా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దష్టి పెట్టడం, ఆమేరకు సూచనలు సలహాలు స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి.నాగమణి, డిఇఒలు, డిప్యూటీ డిఇఒలు, ఎంఇఒలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బాలికను వేధిస్తున్న బాలుడిపై దాడి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

చదువుకుంటున్న బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్న బాలుడిపై బాలిక తండ్రి మంగళవారం బ్లేడుతో దాడి చేశాడు. ఈ దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల చదువుకుంటున్న బాలికను, బాలుర పాఠశాల కు చెందిన పదో తరగతి బాలుడు ప్రేమ పేరుతో వేధిస్తుండటంతో గతంలో బాలిక తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అయినప్పటికీ బాలుడి ప్రవర్తనలో మార్పు రాలేదు. మంగళవారం మళ్లీ బాలికను వేధించడంతో, బాలిక తండ్రి బాబాసాహెబ్ వేధింపులకు పాల్పడుతున్న పదో తరగతి చదువుతున్న బాలుడిపై బ్లేడ్ తో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాలుడిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తీవ్రంగా గాయపడ్డ బాలుడికి చికిత్స అందిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బి.స్వామి తెలిపారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని పామర్రు గ్రామానికి చెందిన బాలిక అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి మంగళవారం ఇన్‌ఛార్జ్ ఎస్ఐ ఎం.లక్ష్మణ్ వివరాలను తెలిపారు. పామర్రు గ్రామానికి చెందిన బాలిక ఈ నెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆమె తల్లి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశారు. బాలిక ఆచూకీ ఎంతవరకు తెలియకపోవడం తో ఈ కేసును పోక్సో కింద నమోదు చేశామని ఎస్ఐ వివరించారు. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా, జైలుశిక్ష

ప్రజాశక్తి - జగ్గంపేట

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో అరెస్టు చేసిన పలువురికి న్యాయమూర్తి జైలు శిక్ష విధించారని సిఐ శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం సేవించిన 13 మందిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు. ఐదుగురికి రూ. 10 వేలు చొప్పున జరిమాని విధించారని తెలిపారు. ఒకరికి 4 రోజులు, ముగ్గురికి 3 రోజులు, నలుగురికి 2 రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని తలెఇపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 10 మందికి ఒక్కొక్కరికి రూ.800 చొప్పున జరిమాన విధించారని తెలిపారు.

యువతిని మోసం చేసిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

యువతిని నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాజమహేంద్రవరం కొంతమూరుకు చెందిన యలమంచిలి పూర్ణ రేఖ బొమ్మూరు డైట్ కళాశాలలో డిప్లమో చేసేది. ఆ సమయంలో అదే కాలేజీలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆత్రేయపురం మండలంలోని వెలిచేరు గ్రామానికి చెందిన సిహెచ్.సురేష్‌కుమార్‌తో పరిచయం పెంచుకుంది. ఇది కాస్తా ప్రేమకు దారితీసింది. సురేష్ కుమార్ ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. పెళ్లి ప్రస్తావన తీసు కొచ్చేసరికి సురేష్ కుమార్ ముఖం దాటవేస్తున్నాడు. దీంతో ఆమె మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

ఇసుక లారీ సీజ్

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఉడుమూడిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని తహాశీల్దార్ పి.శ్రీ పల్లవి మంగళవారం ఏటిగట్టుపై సీజ్ చేశారు. అనధికారికంగా ఇసుక తరలిస్తున్న సమాచారంతో అక్కడకు వెళ్లి లారీ సీజ్ చేశారు. పి.గన్నవరం మండల పరిధిలో ఏ విధమైన అధికారికంగా ఇసుకరాంపులు కేటాయించలేదని తహాశీల్దార పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు..

చొల్లంగి తీర్థం ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - కరప

మండలంలోని ఉప్పలంక గ్రామం మొండి వద్ద ఈనెల 29న జరిగే చొల్లంగి తీర్థం ఏర్పాట్లుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ అనుపమ అధ్యక్షతన దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ చొల్లంగి తీర్థానికి ముందస్తుగా పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు, వైద్య శిబిరాలు, భక్తులు ఏర్పాట్లు పై పర్యవేక్షించాలని అన్నారు. రోడ్ల మరమ్మతులు వంటి పనులను త్వరితగతిని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎన్.సత్యనారాయణ, ఎస్ఐ టి.సునీత, ఇఒపిఆర్‌డి సలాది శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణానికి సహకరించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ పెద బొడ్డు వెంకటాయపాలెంలో పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులను టిడిపి నాయకులు వాడ్రేవు వీరబాబు మంగళవారం పరిశీలించారు. డ్రెయినేజీ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. నిర్మాణానికి ఏర్పడిన అడ్డంకులను స్థానికులతో మాట్లాడి తొలగించారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.

భూముల రీ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కట్టమూరు గ్రామంలో భూముల రీ సర్వేను మంగళవారం ప్రారంభించినట్లు తహశీల్దార్ సిహెచ్. వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రీ సర్వే డిటి దుర్గాభవాని ఆధ్వర్యంలో భూముల రీ సర్వేలో భాగంగా తొలుత ప్రభుత్వ భూములను గుర్తించి ఆ భూములకు హద్దులు నిర్ణయించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూముల రీసర్వే పూర్తయిన తర్వాత రైతుల భూములు రీ సర్వే జరుగుతుందన్నారు. సుమారు 4 నెలలపాటు ఈ సర్వే కొనసాగుతుందన్నారు. ఈ సర్వే నిమిత్తం గ్రామంలో తొమ్మిది బృందాలు పని చేస్తున్నాయన్నారు.

యానాం వార్తలు

కాలువలో పూడికను తీస్తున్న రైతులు

కాలువలో పూడికను తీసిన రైతులు

ప్రజాశక్తి - యానాం

కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించాలని కోరినా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రైతులే పూడికను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఫ్రెంచి కెనాల్లో పెద్దఎత్తున పూడిక పెరిగిపోయింది. దీనిపై పలు దఫాలుగా పిడబ్ల్యూడి శాఖకు రైతులు ఫిర్యాదు చేశారు. అయినా వారిలో చలనం లేకపోవడంతో రైతులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రైతులు స్వచ్ఛంధంగా శ్రమదానం చేసి పూడికను తీతను ప్రారంభించారు. పూడిక తీతకు అయ్యే ఖర్చును ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సొంత నిధులు కేటాయించారు. ఇసుక కాలువ నుంచి దరియాలతిప్ప వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర పూడికతీత పనులు చేపట్టారు. సుమారు 30 మంది రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పూడికను తొలగించడంతో శివారు పంట పొలాలకు సైతం సాగునీరు అందుతుందన్నారు. సుమారు 120 మంది పిడబ్ల్యూడి ఎన్ఎంఆర్‌లు ఉన్నప్పటికీ ఉపయోగం లేదని రైతు నాయకుడు సబ్బతి లోకేశ్వరరావు పేర్కొన్నారు.

పుదుచ్చేరి ఎంపిని కలిసిన పొన్నాడ

ప్రజాశక్తి - యానాం

ఎంపితో పొన్నాడ సతీష్

పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్, ఎంపి వి.వైదిలింగంను ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే మాజీ సిఎం వి.నారాయణ సామి, సిఎల్‌పి లీడర్ వైద్యనాథన్‌లను ఆయన కలిశారు. వారికి తిరుమల తిరుపతి దేవస్థానం నూతన క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ది యానాం తెలగా కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు కాటంశెట్టి రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్దాని దినేష్ పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి - కోటనందూరు

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సిద్ధం కవాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పిలుపునిచ్చారు. మంగళవారం తేటగుంట పార్టీ కార్యాలయంలో తొండంగి, కోటనందూరు, తుని కూటమి నాయకులు, నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పట్టభద్రులకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధిపరిచేందుకు చేస్తున్న కృషిని వివరించాలని సూచించారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, మోత్కూరు వెంకటేష్, చింతమనేని అబ్బాయి, ఇనుగంటి గంట సత్యనారాయణ, గాడి రాజబాబు, అంకమ్మ రెడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి గ్రామ సభలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని దివిలి, తాటిపర్తి, చంద్రమాంపల్లి, తిరుపతి గ్రామాల్లో ఉపాధి గ్రామ సభలు నిర్వహించారు. మంగళవారం జరిగిన గ్రామ సభల్లో ఆయా గ్రామాలకు సంబంధించి ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు గుర్తించిన ఉపాధి పనులకు ప్రణాళికలు, అంచనాలను రూపొందించారు. ఈ గ్రామ సభల్లో ఇన్‌ఛార్జ్ ఎపిఒ సుధీర్, టెక్నికల్ అసిస్టెంట్లు దుర్గాప్రసాద్, బాపూజీ, శ్రీనివాస్, తిరుపతి సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, టిడిపి మండల అధ్యక్షులు కొత్తిమ్ వెంకట శ్రీనివాసరావు, దివిలి సర్పంచ్ పెంకే శ్రీను, ఎంపిటిసి సభ్యులు గుండేపల్లి వీరభద్రరావు, విఆర్ఒ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ఎపి డయాసిస్ బిషప్‌గా 'మేడపాటి'

ప్రజాశక్తి - కరప

కమ్యూనియన్ ఆఫ్ ఇంటర్ నేషనల్ కేథలిక్ కమ్యూనిటీస్ ఎపి డయాసిస్‌కు బిషప్‌గా రెవ. మేడపాటి రాజాకుమార్ నిమమితులయ్యారు. మంగళవారం నడకుదురులోని పూర్ణ పంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు, తెలంగాణ రాష్ట్ర బిషప్ మనోజ్, మాజీ ఎంపిపి యాసలపు దుర్గాప్రసాద్, వేలంగి సర్పంచ్ సవిలే నీలిమ, తదితరులు రాజా కుమార్‌ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవ సువర్ణరాజు, తాళ్ళరేవు జడ్‌పిటిసి రెవ దొమ్మేటి శామ్యూల్‌సాగర్, పులుదిండి బాలసుబ్రహ్మణ్యం, సొసైటీ మాజీ డైరెక్టర్ యడ్ల కృష్ణ, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఉదయ్‌శ్రీనివాస్

ప్రజాశక్తి - కాకినాడ

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి మరింత మందికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో దిశ సమావేశం ఛైర్‌పర్సన్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రటరీ షాన్ మోహన్ సగిలి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన్నరాజప్ప, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, వివిధ మండలాల ఎంపిపిలు, దిశ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు, సమన్వయం, పర్యవేక్షణకు దిశ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశాన్ని ప్రతి మూడు నెలలకు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సభకు వివరించారు. అనంతరం నిర్దేశించిన ఎజెండాలోని ప్రధానాంశాలైన బ్యాంకింగ్‌కి సంబంధించి అంశాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు కనుగుణంగా ప్రస్తుత ప్రగతిని ఈ సందర్భంగా సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపి ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన జూన్ నెల తర్వాత తొలిసారిగా దిశ సమావేశానికి హాజరవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. నూతనంగా ఎంపికైన దిశ కమిటీ సభ్యులు వివిధ మండలాల ఎంపిపిలు, గ్రామ సర్పంచులు, అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు, క్షేత్రస్థాయిలో సమస్యలు, ప్రస్తుతం జరుగుతున్న కార్యకలాపాలు భవిష్యత్తులో చేపట్టబోయే అంశాలపైన ఫలవంతమైన చర్చ జరిగిందన్నారు. సభ్యులు అడిగిన అంశాలపై అధికారులు సక్రమమైన రీతిలో వివరణలు ఇచ్చారని ఆయన వివరించారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలు, లబ్ధిపై ప్రజలకు విస్తత అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా అధికారులు సమన్వయంతో వ్యవహరించి కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాల వివరాలను ప్రజాప్రతినిధులకు కూడా తెలియపరచాలన్నారు. కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు నిర్వహించే కాకినాడ జిల్లా దిశ కమిటీ సమావేశం ద్వారా కాకినాడ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్‌పి ముఖ్య కార్యనిర్వహణాధికారి వివిఎస్.లక్ష్మణరావు, ఎఒ ఎం.బుజ్జిబాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

ప్రజాశక్తి - గండేపల్లి, తాళ్లరేవు

రబీలో పంట సాగు చేసిన ప్రతీ రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదును చేయించకోవాలని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి సూచించారు. మంగళవారం మండలంలోని కె.గోపాలపురం, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగు చేసిన పంట నమోదు, ధ్రువీకరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ చంద్రమౌళి, విఎఎ అలీషా, విహెచ్ఎ సుధ, రైతులు పాల్గొన్నారు. తాళ్లరేవు మండలం పి.మల్లవరంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.ప్రశాంతి పాల్గొని మాట్లాడారు. అనవసరంగా రసాయన మందులు వాడరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ దడాల బుజ్జిబాబు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ, దడాల సత్తికొండ, వెంటపల్లి నాగభూషణం, దున్నా నాగరాజు, నేతల నాగార్జున, సచివాలయ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ అవగాహన

ప్రజాశక్తి - పిఠాపురం

మత్తు పదార్ధాల నుంచి యువతను కాపాడేందుకు పోలీసులు డ్రగ్స్ వద్దు బ్రో అంటూ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కుమారపురం, కందరాడ గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని పట్టణ, రూరల్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వి.కేశవరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంబాబు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి కుల సర్వేపై 308 అభ్యంతరాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎస్‌సి కుల సర్వేపై ప్రజల నుంచి 308 అభ్యంతరాలు వచ్చాయని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. పట్టణ పరిధిలో 219 అభ్యంతరాలు, మండల పరిధిలోని 23 గ్రామాల్లో 89 అభ్యంతరాలు వచ్చాయన్నారు.

సర్టిఫికెట్ పడిపోయినది

ఇస్కపట్ల కామేశ్వరి, తండ్రి: వెంకటరమణ, ముమ్మిడివరం మండలం, తానేలంక పంచాయతికి చెందిన నేను 2010లో 10వ తరగతి పూర్తి చేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము **ది. 21-01-2025న** ఆటోలో ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి మార్కు లిస్టుల ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. వెంటనే మార్కుల లిస్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: ఇస్కపట్ల కామేశ్వరి,
తండ్రి: వెంకటరమణ,
డోర్ నెంబర్. 6-109, చినపేట, తానేలంక,
ముమ్మిడివరం మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం: 96764 03250

CHANGE OF NAME

I, **SAYYAD NOOR, S/o Mowlana,** and Residing at 2-20-15/10, Shanthi Nagar, Nidadavole, E.G.Dist., I have Changed my name from **SYED NOOR (OLD NAME)** to **SAYYAD NOOR (NEW NAME).** Henceforth I am being called as **SAYYAD NOOR** for all purposes.

CHANGE OF NAME

I, SYED YASEEN BASHA, S/o. SAYYAD RASHEED BASHA, Age 50 years, Male, Muslim, resident of D.No.8-107/1, Canal Road, Samisragudem, Nidadavole Mandal, E.G.Dt., I have changed my name from **Sayyad Yasin Basha (Old Name)** to **SYED YASEEN BASHA (New Name)** henceforth i am being called **SYED YASEEN BASHA, S/o. SAYYAD RASHEED BASHA** for all purpose.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం పట్టణం, కడకట్ల కాపురస్తులు యంత్రపాటి సిద్ధిరాజు తండ్రి: బులి గోతియ్య గారు మాకు యిచ్చిన సంజాయిషీ మేరకు

ది. 18-01-2025 వ తేదిన మధ్యాహ్నం 2-00 గంటల సమయములో **ఎల్.ఐ.సి. బాండ్ నెం. 1) 805786385 2) 805779059** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాడేపల్లిగూడెం వారు నా క్లయింటు పేరున జారీ చేసిన **చెక్ బుక్ లీఫ్స్ నెంబర్స్ 039266 to 039290, 039391 to 039440, 947531 to 947630, 667831 to 667930** మరియు హెచ్.డి.ఎఫ్.సి. తాడేపల్లిగూడెం వారు నా క్లయింటు పేరున జారీ చేసిన బ్యాంకు చెక్ బుక్ లీఫ్స్ నెంబర్సు **000031 to 000055, 000006 to 000030** పట్టుకొని తాడేపల్లిగూడెం నుండి రాజమండ్రి వయా నల్లజర్ల మీదుగా రాజమండ్రి వెళుతూ వుండగా మధ్యలో దేవరపల్లి సెంటర్ లో జిరాక్స్‌లు తీసుకొనుటకు వెళ్లుచున్న సమయములో పైన ఉదహరించిన పత్రములు కలిగిన బ్యాగ్ మార్గ మధ్యములో పడిపోయినది. అతను ఎంత వెతికినా గాని కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల మా క్లయింటుకు అందచేయగలరు. దొరికిన వారు ఎటువంటి లావాదేవీలు ఆ పత్రములతో జరిపిన యెడల మా క్లయింటు బాధ్యులు కారని తెలియజేయుచున్నాను.

నా క్లయింటు చిరునామా:

యంత్రపాటి సిద్ధిరాజు	**సాలి కొండలరావు**
31వ వార్డు, కడకట్ల	అడ్వకేట్,
తాడేపల్లిగూడెం - 534 101	తాడేపల్లిగూడెం
సెల్: 9155514569	సెల్: 9866602908

CHANGE OF NAME

I, KOTHARI VIKRAM KUMAR JAIN, S/o. Kothari Kantilal Jain, D.No. 30-06-18, 2nd Floor, Besta Veedhi, Opp. Ramula vari Temple, Rajamahendravaram Urban E.G. Distrct, A.P., My name is changed name from **KOTHARI VIKRAM KUMAR** (Old Name) to **KOTHARI VIKRAM KUMAR JAIN** (New Name). Hence forth being called **KOTHARI VIKRAM KUMAR JAIN,** S/o. Kothari Kantilal Jain, for all purpose.

CHANGE OF NAME

I, SAPNA KUMARI JAIN, W/o. Rajendra Kumar Jain, D.NO. 9-21-11, Khaji Street, Rajamahendravaram (Urban), E.G. District, PIN: 533101, A.P., I have changed my name from **SAPNA JAIN** (Old Name) to **SAPNA KUMARI JAIN** (New Name). Hence forth Iam being called **SAPNA KUMARI JAIN,** W/o. Rajendra Kumar Jain, for all purpose.

CHANGE OF NAME

I, KAPILA SRAVANTHI, W/o. Kapila Phani Bhaskar, D.NO. 2-66, Vemana Street, Opp. Dowlaiswaram, Rajamahendravaram Rural, E.G. District, PIN: 533125, A.P., My name is changed name from **VISSAPRAGADA SRAVANTHI** (Old Name) to **KAPILA SRAVANTHI** (New Name). Hence forth being called **KAPILA SRAVANTHI,** W/o. Kapila Phani Bhaskar, for all purpose.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం పట్టణం, కడకట్ల కాపురస్తులు ముప్పిడి జోషీబాయి భర్త: యంద్రపాటి సిద్ధిరాజు గారు మాకు యిచ్చిన సంజాయిషీ మేరకు

ది. 18-01-2025 వ తేదిన సుమారు మధ్యాహ్నం 2-00 గంటల సమయములో నా క్లయింటు భర్తగారైనటువంటి యంద్రపాటి సిద్ధిరాజు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాడేపల్లిగూడెం వారు నా పేరున జారీ చేసిన **చెక్ బుక్ లీఫ్స్ నెంబర్స్ 358781 to 358830, 002396 to 002495,** అనగా **358801, 358805, 358806, 358807, 358808, 358810, 358811, 358812, 358814, 358815, 358816, 358817, 358818, 358820, 358821, 358822, 358825, 358826, 358828, 358829, 002405, 002418, 002419, 002420, 002421, 002422, 002423, 002434,** మరియు హెచ్.డి.ఎఫ్.సి. ఏలూరు వారు నా పేరున జారీ చేసిన బ్యాంకు చెక్ బుక్ లీఫ్స్ నెంబర్సు **000001 to 000005** పట్టుకొని తాడేపల్లిగూడెం నుండి రాజమండ్రి వయా నల్లజర్ల మీదుగా రాజమండ్రి వెళుతూ వుండగా మధ్యలో దేవరపల్లి సెంటర్ లో జిరాక్స్‌లు తీసుకొనుటకు వెళ్లుచున్న సమయములో పైన ఉదహరించిన పత్రములు కలిగిన బ్యాగ్ మార్గ మధ్యములో పడిపోయినది. అతను ఎంత వెతికినా గాని కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల మా క్లయింటుకు అందచేయగలరు. దొరికిన వారు ఎటువంటి లావాదేవీలు ఆ పత్రములతో జరిపిన యెడల మా క్లయింటు బాధ్యులు కారని తెలియజేయుచున్నాను.

నా క్లయింటు చిరునామా:

ముప్పిడి జోషీబాయి	**సాలి కొండలరావు**
31వ వార్డు, కడకట్ల	అడ్వకేట్,
తాడేపల్లిగూడెం - 534 101	తాడేపల్లిగూడెం
సెల్: 9542098562	సెల్: 9866602908

దొంగను పట్టించిన 'యాపిల్ ఇయర్ ఫోన్స్'

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట- పెద్దాపురం రోడ్ లో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన టీ టైం దుకాణంలో చోరీకి పాల్పడిన దొంగను యాపిల్ ఐఫోన్‌కు చెందిన ఇయర్ ఫోన్స్ పట్టించాయి. వినేందుకు ఇది ఆశ్చర్యం కలిగించినా ఇది వాస్తవమని పోలీసులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే...టీ టైమ్ దుకాణం పైన ఉన్న రేకు షెడ్ నుంచి షాపు లోకి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తి సోమవారం అర్ధరాత్రి షాపులో ఉన్న నగదుతో పాటు పలు వస్తువులు దొంగిలించాడు. టీ టైమ్ యజమాని సబ్బినీడి శివ సాయి దొంగను పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేశారు. సుమారు రూ.40వేలు విలువైన వస్తువులు, నగదు దొంగలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితుడు షాపులో ప్రవేశించడం వెంటనే తనకు అవసరమైన వస్తువులను తీసుకుని సిసి కెమెరాలను ఆఫ్ చేసి వెలుతురు కోసం షాపులోని సామాగ్రిని వెలిగించి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ఈ చోరీలో యాపిల్ ఇయర్ బడ్స్ ఆపిల్ ఛార్జర్ రూ.40 వేలు నగదు విలువైన వస్తువులు దొంగిలించినట్లు తెలిపారు. అయితే నిందితుడు యాపిల్ ఇయర్ బడ్స్ దొంగలించి అనంతరం మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఆన్ చేయడంతో నిందితుడున్న లొకేషన్ తెలియడంతో దాని ఆధారంగా కాకినాడలో నిందితుని పట్టుకుని సామర్లకోట పోలీసులకు అప్పగించారు. అయితే దొంగతనానికి పాల్పడిన వ్యక్తి సామర్లకోటకు చెందిన సిద్దిరెడ్డి జోగిరాజుగా పోలీసులు తెలిపారు. యజమాని ఫిర్యాదుపై కేసును నమోదు చేసి సామర్లకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

ప్రజాశక్తి - శంఖవరం

మండలం తహశీల్దార్‌గా ఎ.తాతారావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ కలెక్టరేట్‌లో విధులు నిర్వర్తించిన తాతారావు బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన పోతురాజు పదోన్నతిపై ఎటపాక డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలపై సిబ్బందితో సమీక్షిస్తానని అన్నారు. సబ్ ప్లాన్ ఏరియాలోని 5 గ్రామాల్లో రి సర్వేపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఆర్ఐ రేవతి, ఇతర సిబ్బంది స్వాగతం పలికారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు మంగళవారం స్థానిక రాయవరం రోడ్ మార్కెట్ సెంటర్‌లో సైబర్ నేరాలపై కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చేయవద్దని, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను నమ్మి డబ్బు చెల్లించవద్దని, మీ యొక్క బ్యాంకు ఖాతా డెబిట్, క్రెడిట్ కార్డులు వివరాలు ఎవరికీ తెలియపరచవద్దని, నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రెడ్డి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర స్వామి ఉత్సవాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

సంఘ సంస్కర్త, సమానత్వాన్ని ప్రబోధించిన బసవేశ్వర స్వామి ఉత్సవాలు మంగళవారం మండలంలోని జి రాగంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీర శైవులు నిప్పుల గుండంపై నడిచి శైవ ఆరాధనలు నిర్వహించారు.

మహిళా సమాఖ్య సమావేశం

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల మహిళా సమాఖ్య సమీక్ష సమావేశం మండల అధ్యక్షురాలు కలవల రత్నం ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో స్త్రీ నిధి, ఉన్నతి, కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ రికవరీ, కొత్త రుణాలు విడుదలపై చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఎహెచ్‌జి ఇన్కమ్ సర్వే, లోకోస్ ప్రొఫైల్ సర్వే, లక్పతి దిది అజీవిక రిజిస్టర్ నమోదు, విలేజ్ పోవేర్టీ రిడక్షన్ ప్లాన్ సర్వే వంటి పథకాలపై ఎపిఎం సన్యాసిరావు వివరించారు.

71 మందికి ఆధార్ నమోదు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో మంగళవారం ఆధార్ నమోదు ప్రారంభమైందని ఎంపిడిఒ డి.శ్రీలలిత అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం ఐదు గ్రామాల్లో ఈ ఆధార నమోదు జరిగిందన్నారు. జె.తిమ్మాపురంలో 19 మందికి, ఆర్‌బి.కొత్తూరులో 16 మందికి, దివిలిలో 11 మందికి, ఆనూరులో 8 మందికి ఆధార్ నమోదు జరిగిందన్నారు. 0 నుంచి 6 సంవత్సరాల మధ్య వయస్సు బాలలకు ఆధార్ నమోదు కోసం మండల పరిధిలో 8 గ్రామాల్లో ఆధార్ ప్రత్యేక క్యాంపు నిర్వహించామన్నారు.

స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కృషి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ టిడిపి కో -ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి అన్నారు. మంగళవారం వలసపాకలు లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్టీల్ ప్లాంటును సంక్షోభం నుంచి బయటపడేందుకు సిఎం చంద్రబాబు చేసిన కృషికి ఫలితమే నని అన్నారు.